## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## దుర్వాసనతో తట్టుకోలేకపోతున్నాం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 56 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 22 ఫిబ్రవరి 2026






- కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్
# నమో భారత్ కారిడార్

ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

నిఘా వర్గాల హెచ్చరికలు జారీ

ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర



# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ మిగతా2లో...

## కాంగ్రెస్‌లో కష్టపడితేనే
# పదవులు వరిస్తాయి



- అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి ● డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**వికారాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై మిగతా2లో...

## దేశం నుంచి చొరబాటుదార్లను
# తరిమేస్తాం

**ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక**



**గౌహతి,21 (పిసిడబ్ల్యూ న్యూస్):** నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని మిగతా2లో...

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని
# మన్నించిన సిసిఐ

- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
- పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును మిగతా2లో...



## మహిళల ఆర్థిక సాధికారతే
# తెలంగాణ ప్రగతి

**- జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క**



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సా ధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. గడిచిన రెండేండ్లలో మహిళా సంఘాలకు రూ.35.435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు మిగతా2లో...

## అన్ని దేశాలపై 10 శాతం
# సుంకాలు

- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్గంధం విధిస్తానని హెచ్చరిక




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్ నుంచి సంతకం చేయడం మిగతా2లో...

## ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన
# సర్ ప్రక్రియ

**గుజరాత్‌లో 68 లక్షల 12 వేల 711 ఓట్ల తొలగింపు**

**వవరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం**




## అమెరికాతో ఒప్పందం
# రైతాంగానికి నష్టం

- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి మిగతా2లో...

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో
# ఒక్క ఇల్లు కూడా లేదు

**కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి**

**పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని మిగతా2లో...

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేదన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు.

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు.

# మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ.3.5 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అ÷-దదె బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎలాంట్లు మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. జీడీపీలో మన దేశ మహిళల భాగస్వా మ్యం 18 శాతమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 40 శాతంగా ఉందన్నారు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్‌లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్‌తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్- పాక్ యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను.

పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరు ద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీం కోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు. రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ పక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐర్ పక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81,065కు తగ్గింది. తర రాష్ట్రాల్లోనూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46,56,215 నుంచి 5,15,19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87,30,914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58,040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర పక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజూరు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల, ఆధ్వర్యంలో బయోమెడికల్ రీసెర్చ్‌పై అంతర్జాతీయ సదస్సు విజయవంతం..



**హనుమకొండ : ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండ లోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 19 నుండి 21 వరకు మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు "బయోమెడికల్ రీసెర్చ్ ఫర్ గ్లోబల్ హెల్త్ : అడ్వాన్సెస్ , అపోర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్" (హైబ్రిడ్ విధానం) అనే అంశంపై విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ గారు అధ్యక్షత వహించారు.మూడు రోజుల పాటు ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, ఆచార్యులు పాల్గొని విశిష్ట శాస్త్రీయ చర్చలు జరిపిన ఈ అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అమెరికాలోని వర్జీనియా కామన్వెల్త్ యూనివర్సిటీ కి చెందిన ప్రొఫెసర్ కర్ణం శ్రీనివాస్ మూర్తి గారు హాజరై, ఆధునిక వైద్యశాస్త్రంలోని అణు స్థాయి పునాదులపై కీలక ప్రసంగం చేశారు.సాంకేతిక సమావేశాలలో క్యాన్సర్ జీవశాస్త్రం, సమగ్ర వైద్యం, సంక్రమణ రోగాల చికిత్సా విధానాలు, ఔషధ ఆవిష్కరణ, జీవనశైలి సంబంధిత వ్యాధులు, పునరుత్పత్తి వైద్యం వంటి విభిన్న అంశాలపై చర్చలు జరిగాయి.ఐఐటీ చెన్నైకి చెందిన ప్రొఫెసర్ ఆర్. సురేష్ గారు క్యాన్సర్ యొక్క ముఖ్య లక్షణాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. అమెరికాలోని టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ కి చెందిన ప్రొఫెసర్ డి. సాంబా రెడ్డి గారు కొత్త ఔషధ అభివృద్ధి మార్గాలపై మాట్లాడారు. జే ఎన్టీయూ హైద్రాబాద్ కు చెందిన ప్రొఫెసర్ ఎ. ఉమ గారు ఫంక్షనల్ న్యూట్రిషన్ వ్యూహాలపై ప్రసంగించారు.పరాన్నజీవి వ్యాధుల పరిశోధనలో తాజా అభివృద్ధులు, హృదయ సంబంధిత చికిత్సా విధానాలు, మెటబాలిక్ ఆరోగ్యం మరియు బయోమెడికల్ పరిశోధనా నమూనాలపై ప్రముఖ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను సమర్పించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ,హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ రాజేందర్ గారు జీవనశైలి వ్యాధులను తగ్గించడంలో జన్యు కారకాల పాత్రపై ప్రసంగించారు. కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యురాలు ప్రొఫెసర్ షమిత గారు బయోమెడికల్ పరిశోధనలో జంతు నమూనాల పాత్రపై వివరించారు. అదే విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎం. ఈస్టారి గారు "ఎమర్జింగ్ స్ట్రాటజీస్ ఇన్ ఇన్ఫెక్షియస్ డిసీజ్ థెరాప్యూటిక్స్ : ఫ్రమ్ ఎథ్నోమెడిసిన్ టు మాలిక్యులర్ టార్గెటింగ్" అనే అంశంపై ప్రసంగించారు.మూడవ రోజు సమావేశాలు ప్రొఫెసర్ ఎ. సతీష్ బాబు గారి "స్టెమ్ సెల్స్ ఫర్ ఫంక్షనల్ టిస్యూ రిజనరేటశాన్ " అంశంతో ప్రారంభమయ్యాయి. అనంతరం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ కు చెందిన ప్రొఫెసర్ పెరుగు శ్యామ్ గారు ఔషధ రూపకల్పన మరియు ఆవిష్కరణలో కృత్రిమ మేధస్సు ప్రభావంపై మాట్లాడారు. ప్రొఫెసర్ వై. వెంకయ్య గారు మెటాజీనోమిక్స్‌పై తమ పరిశోధన వివరించారు.ఈ సదస్సుకు కన్వీనర్ & ఆర్గనైజింగ్ సెక్రటరీగా డా. పి. రోహిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, జంతుశాస్త్ర విభాగం సేవలందించారు. ఈ అంతర్జాతీయ సదస్సు మౌఖిక మరియు పోస్టర్ ప్రదర్శనల ద్వారా జ్ఞాన మార్పిడి మరియు పరిశోధన భాగస్వామ్యానికి వేదికగా నిలిచి, ప్రపంచ ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో అంతరశాఖ బయోమెడికల్ పరిశోధన ప్రాముఖ్యతను బలపరిచింది.కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డా. రజని లత మరియు డా. రాజశేఖర్, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. ఎ. శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డా. రవి కుమార్, వివిధ విభాగాల అధిపతులు, కమిటీ సభ్యులు, అధ్యాపక వర్గం, విద్యార్థి వాలంటీర్లు, బోధనేతర మరియు సాంకేతిక సిబ్బంది అందరూ సదస్సు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించారు.

# ప్రపంచ మానవాళి విముక్తికి మార్గదర్శి కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక



**నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు**

**మద్దెల ఎల్లేష్ హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి**

**హనుమకొండ : ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలో మానవాళి విముక్తి కొరకు సమ సమాజ నిర్మాణం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక 1848 లో కారల్ మార్క్స్ ఎంగిల్స్ అపూర్వ సోదరులు గా నడుచుకుంటూ పార్టీ ప్రణాళికా రచించడం జరిగిందని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మద్దెల ఎల్లేష్ భారత కమ్యూనిస్టు పార్టీ హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి తెలిపారు. శనివారం కాజీపేట్ లో ఏ ఆర్ నగర్ సిపిఐ కార్యదర్శి సలాకుల స్వరూప అధ్యక్షతన రెడ్ బుక్ డే నిర్వహించడం జరిగినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 178 సంవత్సరాల క్రితం రచించబడిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక ప్రపంచంలో ప్రభంజనం సృష్టించిందని అనేక దేశాలలో రాచరిక వ్యవస్థలను మత రాజ్యాలను దోపిడీ పాలకులను పాతరేసి 1917లో రష్యా విప్లవం 1949లో చైనా విప్లవం 1959లో క్యూబా విప్లవం తూర్పు అనేక దేశాలలో ప్లాటినా అమెరికా దేశాలలో దోపిడీ పాలకులను అంత మొందించి సోషలిస్టు సమాజాలను డెమోక్రటిక్ వ్యవస్థలను నిర్మించుకోవడం జరిగిందని పేర్కొన్నారు భారత దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని కష్ట జీవులైన కార్మికులకు దళితులకు బహుజనులకు మహిళలకు అనేక హక్కులు సాధించి పెట్టిందని నేటి పాలకులు వాటిని రద్దు చేయడం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రెడ్ బుక్ డే సందర్భంగా కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి కాజీపేట మండల సహాయ కార్యదర్శి బరిగెల కుడి స్వామి భోగి స్వరూప పిట్టల సావిత్రి స్వాతి ఎండి ఫరీదా సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు గిరిజన గుండెపై తవ్విన గాయం!



నేల తల్లి చనుబాలు మున్నేరు ప్రవాహం మా తాతల చెమట చుక్కల సాక్షిగా పండిన పచ్చని పొలం ఇప్పుడు ఏ రాజ్యాంగం సాక్షిగా మా గొంతు కోస్తున్నారు ఏ జీవోల నీడలో మా బ్రతుకులను బలి ఇస్తున్నారు 'పెసా' చట్టం మా కొండలకిచ్చిన కోట గోడ గ్రామసభ ఆమోదం లేని ఈ ప్రాజెక్టు, ఎవరి కోసమో ఈ దాడి చీకటి జీవోల మాటున 'లింక్' కత్తులు నూరుతూ సొంత గడ్డపైనే మమ్మల్ని శరణార్థులను చేస్తారా ఒక ప్రాంతానికి వరమై.. మా ప్రాంతానికి శాపమై.. మా దప్పిక తీర్చకుండా నీటిని తరలించడం 'అభివృద్ధి' ఎలా అవుతుంది అది జల వివక్ష కాదా అడవి బిడ్డలపై జరుగుతున్న జల దోపిడీ కాదా నమ్మిన నేలను, కట్టుకున్న ఇళ్లను మింగేసే ఈ కాలువ మాకెందుకు అరవై ఏళ్ల నిరీక్షణను తీర్చని పాలకులారా! కాంక్రీట్ కట్టడాల వెనుక ఉన్నది చిత్తశుద్ధా రాజకీయ స్వార్థమా మున్నేరు రిజర్వాయర్ నిలిపి.. నీళ్ల మళ్లింపునకు ఎందుకు ఇంత ఉత్సాహం తీరంలో చెలరేగుతున్న ఆక్రందన మీకు వినపడటం లేదా భూమే మా ప్రాణం.. నీరే మా జీవనాధారం! చుక్క నీరు పోనివ్వము.. ఒక్క గజం నేల వదులు కోము! రాజ్యాంగం రక్షించబడే వరకు.. మా హక్కులు దక్కే వరకు.. మున్నేరు తీరాన పోరాటం ఆగదు.. గిరిజనం తలవంచదు! (మున్నేరు నీటిని పాలేరుకు తరలించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ జీవో నంబర్ 98 కు నిరసనగా)

- Dt: 19.02.2026 విశ్వ జంపాల న్యాయవాది విశ్వ సమాజం వ్యవస్థాపకులు మొబైల్ నెంబర్ 7793968907

# నిరంతర సాధనతో ఆంగ్ల భాషపై పట్టు సాధించవచ్చు






**భీమారం,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రగట్టు గుట్ట వద్ద గల శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాల లో శనివారం ఆంగ్ల అధ్యాపకుడు మహమ్మద్ జమాల్ ద్దీన్ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థిని కే. వర్ష "హౌ టు స్పీక్ ఇంగ్లీష్ కాన్ఫిడెంట్లీ" అనే అంశం పై ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా ఆంగ్లభాషను నేర్చుకోవాల్సిన పరిస్థితి నీటి కాలంలో ఉన్నదని వాటికి అనుగుణంగానే ఉద్యోగ అవకాశాలు ఉండడంతో ప్రతి ఒక్క విద్యార్థి ఆంగ్ల భాష పై దృష్టి సారించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రజెంటేషన్ ఇచ్చిన విద్యార్థిని అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె. సదానందం, డైరెక్టర్ శివ అధ్యాపకులు రమేష్ ,తిరుపతి,ప్రకాష్ రెడ్డి, రాకేష్, లింగారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనతో తట్టుకోలేకపోతున్నాం

- **మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంతో ప్రజల అవస్థలు**
- **జనసేన నాయకులు శివ ఆవేదన**







జనసేన నాయకులు శివ

**పరకాల ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మునిసిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో 21,11 వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ నాయకులు శివ ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజుల క్రితం పందులు చనిపోయి దుర్వాసనతో ప్రజలు నరకం చూస్తున్నారని అన్నారు. మునిసిపల్ సిబ్బందికి, అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ బ్లాక్ అయి మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచి పోయిందన్నారు. మురుగుతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులు తొలగించి, డ్రైనేజీ శుభ్రం చేయాలని కోరారు. లేకపోతే మృత పందులను మునిసిపాలిటీ కార్యాలయం లో వేస్తామని హెచ్చరించారు. మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వీడకపోతే ప్రజల తరపున జనసేన పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం






**గంగాధర ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ ప్రెసిడెంట్ జిల్లా జగదీష్ వారి అద్వర్యములో జరిగిన సేవా కార్యక్రమలకు చిరు సత్కారం కరిమనగర్ కొత్త మేయర్ కోల గాని శ్రీనివాస్ దీపూతి మేయర్ సునీల్ రావు గారిచే గీత భక్త సమాజం అధ్యక్షుడు బండ సత్తయ్య .వుప్పుల రామేషశీ అద్వర్యంలో జరిగింది.వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ప్రెసిడెంట్ జిల్లా జగదీష్ అద్వర్యములో మేయర్ కొలగాని శ్రీనివాస్ కి చిరు సన్మానం చేయడం జరిగింది.

# జెఈఈ మెయిన్స్‌లో నాగేశ్వరరావు ట్యూషన్స్ ప్రభంజనం

- **99.97 పర్సంటైజ్‌తో వేదచరణ్ రెడ్డి రికార్డు.!**




**హనుమకొండ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ నగరిలోని నాగేశ్వరరావు ట్యూషన్స్ 2025-26 విద్యా సంవత్సరానికి గాను జెఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచాయి. కాజీపేట, భీమారం మరియు వరంగల్ శాఖల్లో శిక్షణ పొందిన విద్యార్థులలో ఎం. వేదచరణ్ రెడ్డి 99.97 పర్సంటైల్‌తో ప్రథమ స్థానంలో నిలిచి సంస్థ గర్వించదగ్గ విజయాన్ని అందించారు. వీరితో పాటు మరో 15 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ సాధించగా, 16 మంది విద్యార్థులు 92 నుండి 98 మధ్య పర్సంటైల్ సాధించి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ శ్రీ పేరబోయిన రాజేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా, వారికి కావలసిన సమగ్ర శిక్షణను అందిస్తూ మున్ముందు మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులకు మరియు వారికి సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా యాన్యువల్ స్పోర్ట్స్



**సత్తుపల్లి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి విద్యాలయం శ్రీ చైతన్య కరికులం ప్రీ ప్రైమరీ విభాగం నందు యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2026 ఘనంగా నిర్వహించారు. దీనిలో తల్లిదండ్రులు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల ఆటలు నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్స్ అంధచేశారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీ ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత బిజీ లైఫ్ షెడ్యూల్లో ఇలాంటి ఆటలు ఎంతో ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు స్పోర్ట్స్ మెన్షిప్, యూనిటీ, కాన్ఫిడెన్స్ తల్లిదండ్రులు పిల్లల మధ్య అనుబంధం ఇంకా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అజిత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ స్వప్న , పిఈటి రాజేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడే వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



**గంగాధర ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ నేడే ఆవిష్కరణ జరగనుంది. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, రజక సంఘాల నాయకులు హాజరుకానున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగూర్ల



**నడికూడ, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్ కోమల దంపతుల కుమార్తె అర్చన భగత్ గౌడ్ ల వివాహ వేడుకకు తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ శ్రీ నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెండా రాజేష్, తిప్పర్తి సాంబశివరెడ్డి, నాగూర్ల ధర్మారావు, నాగూర్ల సంతోష్ రావు, వరికెల కిషన్ రావు, నాగూర్ల రాజీరు, వంగ ఐలయ్య , యాకూబ్ రెడ్డి రమణారెడ్డి, జీవన్ రెడ్డి, సురావు బాపూరావు, లోనే సతీష్, పులి సతీష్, రాజ్ కుమార్ సత్యనారాయణ, రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజన విభాగం బలోపేతమే చేయడమే లక్ష్యం: బాణావత్ మునీంద్ర నాయక్ వెల్లడి



**అన్నమయ్య జిల్లా పుంగనూరు: ఫిబ్రవరి 21 (ఆంధ్ర ప్రదేశ్ పీ.సి.డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాబోవు రోజుల్లో వైయస్సార్ పార్టీ గిరిజన విభాగంను బలోపేతం చేయడమే లక్ష్యమని వైసిపిరాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ అన్నారు. శనివారం వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వైసిపి గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. గిరిజన సంఘం నాయకులు ప్రభాకర్ నాయక్, శ్రీనివాసులు నాయక్ ,రామయ్య, డాబా శీను, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడులు

- 14 మందిపై కేసులు నమోదు
- తాసిల్దార్ ఎదుట బైండ్ ఓవర్





**సత్తుపల్లి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి మండలం గంగారం గ్రామం ప్రకాష్ నగర్ కాలనీ శివారులో గల దూదిగం కొటేశ్ కి చెందిన పామాయిల్ తోటలో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడిచేసి 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొవడశీ జరిగిందని కల్లూరు ఎసిపి వసుంధర యాదవ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి, ఎస్సై అశోక్ కుమార్ తన సిబ్బంది కలిసి దాడి చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి 65 వేల రూపాయలు, కోడిపుంజులు , 2 కత్తులు, 6 మోటార్ సైకిళ్ళు, 11 కార్లు స్వాదీన పరచుకొని వారిని పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తునట్లు కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్ తెలిపారు. పట్టుబడిన వారిని కోడిపందేలు నిర్వహిస్తే వచ్చే ఆర్ధిక ఇబ్బందుల గురించి, కేసుల వలన జరిగే నష్టాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా నిందితులను బైండవర్ నిమిత్తం సత్తుపల్లి తహసీల్దారు ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. కల్లూరు సబ్ డివిజన్ పరిదిలో గల పోలీసు స్టేషన్ల పరిధి లో ఎటువంటి కోడిపందేలు, పేకాట, ఆన్లైన్ బెట్టింగ్, అక్రమ ఇసుక రవాణా మొదలయినవి నిర్వహిస్తే పోలీసు అధికారులకు తెలియజేయాలని వారి వివరాలు వారికి గోప్యంగా ఉంటాయని ఏసీపీ తెలిపారు.కోడిపందాలలో పట్టుబడిననిందితుల వివరములను పోలీసులు తెలిపారు.గంగారం గ్రామంనకు చెందిన బొత్తులు రవి,బండారు వెంకటేష్ , భద్రాది కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కు చెందిన గోపతి శ్రీనివాసరెడ్డి, చింతంపల్లి గ్రామం చెందిన దూదిగం కొటేశ్ , వేమిరెడ్డిపల్లి విస్సన్నపేట మండలం చెందిన మోరంపూడి రంజిత్,అన్నావరం గ్రామం చెందిన మొండితోక రాజు నెర్సు కిరణ్ కుమార్, వేమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరంపూడి చందు,దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి రామ్,గంగారం చెందిన దేవళ్ళ చిరంజీవి, తిరువూరు మండలం వావిలాల గ్రామానికి చెందిన దుగ్గిరాల వెంకటేశ్వరావు, ఏ కొండూరు మండలం గోపాలపురం గ్రామానికి చెందినమోడు పవన్ కళ్యాణ్, రామన్నపాలెం గ్రామంకు చెందిన దొడ్డా సురేందర్, మందలపల్లి గ్రామానికి చెందిన పాశం సాయి కోడిపందాలు ఆడుతుండగా పట్టుపడ్డారని తెలిపారు.

# సిడిఎ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ







## పేదమధ్యతరగతి మహిళలకు ఆర్థిక చేయూత లక్ష్యంగా సేవా కార్యక్రమం

## 2.40 లక్షలతో ఆర్థిక చేయూత

**కల్లూరు, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమాజ సేవా దృక్పథంతో పనిచేస్తున్న జణూ ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సిడిఎ కార్యదర్శి ఎనోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాధవి చేతుల మీదుగా 20 మందికి కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. సిడిఎ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆమె అభినందించారు.సిడిఎ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను కూడా నిర్వహిస్తోంది. 2023 నుండి ప్రతి సంవత్సరం 100 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆదాయం సంపాదిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని వివరించారు.అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని సి డి ఎ ఆధ్వర్యంలో మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 350 ఉచిత నీటి బోర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాల్లో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ ఫీడింగ్ సెంటర్ ద్వారా 120 మంది పేద విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు దాతలు, స్నేహితుల సహకారంతో కొనసాగుతున్నాయని సి డి ఎ కార్యదర్శి పి. ఏనోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలు, విద్యార్థులకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవిని శాలువల తో ఘనంగా సన్మానించారు.ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నా బాలరాజు, మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, సిస్టర్ చంద్రలీల, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లు పాల్గొన్నారు. లబ్ధిదారులు సి డి ఎ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ద్రోహ శక్తులకు కాంగ్రెస్ అడ్డా...

**రాహుల్ గాంధీ తీరు దేశానికే శాపం.**

**అంతర్జాతీయ వేదికలపై భారత పరువు తీస్తున్న విపక్షం..**

**ఖమ్మం అతిథి గృహం వద్ద కదం తొక్కిన కమలదళం.**



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :**దేశ ప్రతిష్టను మంటగలుపుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ తీరుపై ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తూ అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పరువు తీయడమే ఏకైక లక్ష్యంగా రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహం సమీపంలో చేపట్టిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టలపై నిప్పులు చెరిగారు. దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.దశాబ్దాల పాటు దేశాన్ని కొల్లగొట్టిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు అధికారం లేకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న తరుణంలో ఆ అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ దేశద్రోహ శక్తులతో చేతులు కలిపిందని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న విదేశీ ప్రతినిధుల ముందు దిగజారుడు ప్రదర్శనలు చేయడం కాంగ్రెస్ నాయకుల సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఇలాంటి దివాలాకోరు చర్యలతో దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఉనికికే ప్రశ్నార్థకం చేసే స్థాయికి రాహుల్ గాంధీ దిగజారడం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొన్నారు. దేశ అంతర్గత విషయాలను ప్రపంచ వేదికలపై రచ్చ చేస్తూ కాంగ్రెస్ నాయకులు దేశ ద్రోహులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీయుల ముందు భారతీయులు తలదించుకునేలా ప్రవర్తించినందుకు రాహుల్ గాంధీ తక్షణమే యావత్ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దొడ్డి దారిన రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.స్థానిక అతిథి గృహం వద్ద జరిగిన ఈ భారీ ఆందోళనలో ఖమ్మం నగరానికి చెందిన వందలాది మంది కాషాయ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేస్తూ ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. నాయకులు అల్లిక అంజయ్య , నకరికంటి వీరభద్రం, ఆర్ వి ఎస్ యాదవ్ ,అనిత, కొనతం లక్ష్మీనారాయణ, జ్వాలా నరసింహారావు శాసనాలు సాయిరాం ,రుద్ర గాని మాధవ్ సుబ్బారావు ,నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## వివాది వేడుకల్లో పాల్గొన్న జనసేన నేత కోల సోమశేఖర్



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 21 (ఆంధ్రప్రదేశ్ పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలోని హైటెక్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్ర అడ్వకేట్ జనరల్ దొమ్మలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకల్లో నియోజవర్గ జనసేన పార్టీ నేత కోలా సోమశేఖర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రపంచ కవుల మహాసభలో కట్టెకోలకు సత్కారం

- అభినందించిన

**ప్రముఖ కవులు, సాహితీవేత్తలు**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్రం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలను నిర్వహించారు. ఏపీ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళారత్న పొట్లూరి హరికృష్ణ నేతృత్వంలో నిర్వహించిన ఈ సభలకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరై తన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరిస్తూ కవులు సమాజానికి దశాదిశా నిర్దేశించే విధంగా కవిత్వాన్ని వెలువరించాలని సూచించారు. అనంతరం కవులను కవయిత్రులను ఘనంగా సత్కరించారు. కట్టెకోల చిన నరసయ్యకు శాలువా కప్పి మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించారు. పొట్లూరి హరికృష్ణ పలువురు సాహితీవేత్తలు నరసయ్యను అభినందించారు.



# ఆయిల్ పామ్ సాగు రైతులకు మేలు

**• ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు**





**పెనుబల్లి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభసాటిథి అని ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలం పరిధిలో అగ్రహారం గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉద్యానవనశాఖ అధికారి నగేష్ అధ్యక్షతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ వి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ పంటలైన పత్తి, మిరప, వరి పంటలు కాకుండా, ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంట కి కోతుల బెడదా తక్కువగా ఉంటుందని, ప్రకృతి వైపారీత్యాల నుండి తట్టుకుంటుంధని అన్నారు. రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ సాగు కు మార్కెట్ సదుపాయం ఉన్న పంట అని తెలిపారు. ఆయిల్ పామ్ లో చేపట్టాల్సిన ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, చీడ, పీడ ల యాజమాన్యం గురించి రైతులకు వివరించినారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి జి నగేష్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి శంకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ నాగలక్ష్మి, యుగందర్, డ్రిప్ ప్రతినిధులు టీ సుమన్, డి సురేష్, రైతులు పాల్గొన్నారు.

# భాషా వైవిధ్యం పై యువతకు చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాలి: కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 21 (ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని ప్రభుత్వ శుభారాం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ భాషా వైవిధ్యానికి యువత ప్రధాన సంరక్షకులని ఆయన అన్నారు. భాషా వైవిధ్యం పై యువత చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సోమరాజు, షాహిదాబాను, డాక్టర్ సి.పవిత్ర, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే గురుకులాలకు ప్రవేశ పరీక్ష: గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ



**కల్లూరు, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి మరియు ఆరవ తరగతికి నుండి తొమ్మిదవ తరగతి వరకుమిగిలిన బ్యాక్లాగ్ సీట్ల కొరకై జరుపబడే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నేటి ఆదివారం 22 న నిర్వహిస్తున్నట్లు టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, జెసి బాలికల కల్లూరు ప్రిన్సిపల్ పి.కనకదుర్గ తెలియజేశారు. ప్రవేశ పరీక్ష 22 ఫిబ్రవరి ఆదివారం న ఉదయం 11 గంటల నుండి 1గంట వరకు పరీక్ష జరగనున్నట్లు తెలియజేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు పెన్ను బ్లూ లేదా బ్లాక్ పాడ్, హాల్ టికెట్ ఆధార్ తప్పనిసరిగా తీసుకొని ఉదయం 10 గంటలకల్లా పరీక్ష కేంద్రానికి రావాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు అని తెలిపారు. ఇందులో బాలురు 258 మంది బాలికలు 222 మంది మొత్తం 480 మంది పరీక్ష రాస్తున్నట్లు ఆమె తెలియజేశారు. విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్ష రాయాలని కోరారు.

# ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

**• రోడ్డు ప్రమాదములో కాలు విరిగిన వ్యక్తి**



**సత్తుపల్లి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రంలో సత్యం పేట గ్రామం నుంచి కూలి పని నిమిత్తం బయలుదేరిన ద్విచక్ర వాహనదారుడు తోట కృపారావు సత్తుపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కింద పడిపోయాడు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ ఏకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కృపారావుకి కుడికాలు తొడ ఎముక విరిగిపోవడం తో గమనించిన సత్తుపల్లి 108 సిబ్బంది అక్కడికక్కడే కట్లు కట్టి ( ఆధునిక వైద్య విధానంలో స్ప్లింటింగ్ ) మెడ పట్టి పెట్టి, ఇంజక్షన్స్ అందిస్తూ ఆక్సిజన్ పెడుతూ, ధైర్యం చెబుతూ సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని, సత్యం పేట కాకర్లపల్లి సత్తుపల్లి వాహనదారులు, ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు.

# తలసేమియా నివారణకు ముందస్తు పరీక్షలే మార్గం







**- ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం**

**- గర్భిణిలు ముందస్తు పరీక్షల ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చు**

**- వివాహానికి ముందు పరీక్షల ద్వారా ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చు**

**- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా అవగాహన ర్యాలీ**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారానే తలసేమియా వ్యాధిని నివారించడం సాధ్యమవుతుం దని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై ఖమ్మంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పాత బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ప్రతినిధులు, వైద్యులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహానా బేగం మాట్లాడుతూ... తలసేమియా అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని, ఇది క్యారియర్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల్లో ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర రక్తహీనత, జాండిస్ వంటి సమస్యలు తలెత్తుతాయని, అస్తమానం రక్తం ఎక్కించడం వల్ల వారి జీవితకాలం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్‌బీ ఎలక్ట్రోఫోరసిస్ (హెచ్‌బి ఎ2) పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చున్నారు. ముఖ్యంగా గర్భిణిలు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తలసేమియా బాధితులను జబ్బు పడిన వారుగా కాకుండా 'క్లినికల్లీ ఛాలెంజ్డ్' వ్యక్తులుగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏఐ, రోబోటిక్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ జీన్ ఎడిటింగ్ ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధిని పూర్తిగా నయంచేసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల వెనుక ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులను ఆయన 'సైలెంట్ హీరోస్'గా అభివర్ణించారు. రక్తదానం చేయడం ద్వారా ఈ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్ మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్త మార్పిడి అవసరమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వివాహం చేసుకోబోయే వారు ముందస్తుగా క్యారియర్ పరీక్షలు చేయించుకుంటే, తర్వాతి తరానికి ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులతో కలిసి తలసేమియా రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తలసేమియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, ప్రముఖులు మమత, అనురాధ, సంస్థ ప్రతినిధులు పి.పావని, ఉదయభాస్కర్, రవిచందర్, వంశీ కిరిటి, రక్తదాతలు వంశీ, నవీన్, చిన్నారులు, తల్లిదండ్రులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో కాషాయపు విజయంతో కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్...





**- కరీంనగర్ సెంటిమెంట్ గుబులు మొదలైంది...**


**- రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది భవిష్యత్తు అంతా బిజెపి దే...**

**- వచ్చే నెలలో జరిగే శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి..**

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్...**

**కరీంనగర్,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రప్రదంగా కరీంనగర్ గడ్డపై తొలిసారిగా మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం శుభ పరిణామని, కరీంనగర్ గడ్డ నుండే రాష్ట్ర చరిత్రను మార్పు చేసే అనేక ఘటనలు జరిగాయని, కరీంనగర్ సెంటిమెంట్ ను ఎంతోమంది బలంగా విశ్వసిస్తారని, సెంటిమెంట్ గుబులు అన్ని పార్టీలకు మొదలైందని, చరిత్ర తిరగరాసే విధంగా బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసిన బీజేపీ ఇక తిరుగు లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్లోని సాయి మహాలక్ష్మి గార్డెన్స్ లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, భవిష్యత్తు అంతా బిజెపి దేనన్నారు.. ఉచితాలు, హామీలు, ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ గారడి చేసి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని మరిచి సీఎం కుర్చీని కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. వచ్చేనెల జరగబోయే ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తి నిర్మాణం ద్వారా సంస్థ నిర్మాణం, సంస్థ నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అని చాటి చెప్పిన పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపెట్టిన మార్గంలో పార్టీ శ్రేణులు అందరూ నడవాలన్నారు. శిక్షణ లో అనేక విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశిక్షణ ప్రోగ్రాం కు సంబంధించి పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ , ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లతో పాటు వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# సిఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఖమ్మం క్రీడాకారుడికి అరుదైన గౌరవం






**• వెయిట్ లిఫ్టింగ్ రిఫర్‌గా మందుల సుధాకర్**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 22, 23 తేదీల్లో హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సిఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఖమ్మం జిల్లా దానవాయిగూడెంకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు, కోచ్, రెఫరీ శ్రీ మందుల సుధాకర్ ను అధికారిక రెఫరీగా ఆహ్వానించడం విశేషంగా మారింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో రెఫరీగా ఎంపిక కావడం ఆయన క్రీడా ప్రస్థానానికి మరో మైలురాయిగా నిలిచింది. ప్రస్తుతం దానవాయిగూడెంలోని సేక్రెడ్ హార్ట్ ఈఎం స్కూల్‌లో శారీరక విద్య ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న సుధాకర్ మూడు దశాబ్దాలకుపైగా క్రీడారంగంలో విశేష అనుభవాన్ని సంపాదించారు. క్రీడాకారుడిగా, కోచ్‌గా, రెఫరీగా అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ క్రీడా వర్గాల ప్రశంసలు పొందుతున్నారు. 1984లో చండీగఢ్ లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటారు. అనంతరం 1987-88లో భువనేశ్వర్ లో నిర్వహించిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి ఖ్యాతి పొందారు. 1987లో ఎర్నాకులం లో జరిగిన సీనియర్ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. 1988-89లో కోల్కత్తా లో జరిగిన జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. 1995లో పుదుచ్చేరి లో జరిగిన సౌత్ ఇండియా సీనియర్, జూనియర్ పోటీల్లో పాల్గొన్నారు. అదేవిధంగా జబల్‌పూర్ లో జరిగిన సబ్ జూనియర్ నేషనల్ పోటీల్లో కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. 1991లో హైదరాబాద్ లో జరిగిన ఇండియన్ ఆర్మ్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, గుంటూరు, కడప, అముదాలవలస, ఎలూరు, హైదరాబాద్, ఇల్లందు తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ సంఘంలో ఈసీ సభ్యునిగా సేవలందిస్తూ యువ క్రీడాకారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. కోచ్‌గా, రెఫరీగా, నిర్వాహకుడిగా ఆయన అందిస్తున్న సేవలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి. సిఎం కప్ వంటి ప్రతిష్టాత్మక పోటీలకు రెఫరీగా ఎంపిక కావడం ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి మరో గౌరవంగా నిలిచింది. జిల్లా క్రీడాభిమానులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ మందులో సుందరకరుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.



TELANGANA WEIGHTLIFTING ASSOCIATION
(REGD. No. 838 OF 2014)
Affiliated to Indian Weightlifting Federation And Telangana Olympic Association

PRESIDENT SRUTHI MUKIRI, president@twla.org.in, 99591 00009 | GENERAL SECRETARY PUSPALA VENKATA RAMANA, generalsecretary@twla.org.in, 98480 45513 | TREASURER SAIDULU GOSUKONDA, treasurer@twla.org.in, 90006 69007

To,
Shri. M. Sudhaker,
Executive Committee Member,
Telangana Weight Lifting Association.

Date: 20/Feb/2026

Sub:- Deputation for 2nd Edition of Chief Ministers Cup-2025-26, to be held at LB Stadium, Hyderabad, From 22nd to 23rd of February, 2026.

Dear Sir,
With reference to the above subject, You have been appointed as Technicial Official for the forth coming 2nd Edition of Chief Ministers Cup-2025-26, going to be held at LB Stadium, Hyderebad, from 22nd to 23rd of February, 2026.

So, hence you are requested to report by 07.00 am on 22nd february'2026, at the above venue. LB Stadium (indoor), Hyderabad.

Thanking you,
Yours Sincerely,
M. Sruthi,
President,
Telangana Weight Lifting Association.

REG No: 838/2014

H. No: 4-86, Maruthi Nagar, Malkajgiri, Hyderabad, Telangana – 500047
www.twla.org.in

# రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామానికి 25 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కరెంటు సమస్యకు చెక్



**రఘునాథపాలెం, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం పరిధిలోని దొనబండ గ్రామంలో గత పదేళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ కొరత సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఎండాకాలంలో తక్కువ వోల్టేజ్ కారణంగా కూలర్లు, ఫ్యాన్లు, టీవీలు, ఏసీలు సరిగా పని చేయక గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండేవారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు సర్పంచ్ నవీన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. పరిస్థితిని సమగ్రంగా వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ ఎ.ఇ. సతీష్ కుమార్ వెంటనే చర్యలు చేపట్టి గ్రామానికి 25 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి ఏర్పాటు చేయించారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడి, తక్కువ వోల్టేజ్ సమస్యకు గణనీయంగా పరిష్కారం లభించింది. గ్రామస్తులు సర్పంచ్ నవీన్ మరియు విద్యుత్ శాఖ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# త్యాగశీలి ధైర్యశాలి నేటి తరానికి ఆదర్శప్రాయుడు చిదురాల విశ్వనాథ్ గుప్తా



**హన్మకొండ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ, పీడన వివక్షత లేని సమ సమాజం నిర్మాణం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ తాలూకాలో పోరాటాలని నిర్వహిస్తున్న నేపథ్యంలో చిదురాల విశ్వనాథ్ గుప్తా తోకల కొమర రెడ్డి సహచరుడుగా త్యాగనిరతితో ధైర్యశాలిగా నాటి ప్రజా వ్యతిరేక వ్యతిరేక శక్తులను మొక్కవో నీ ధైర్యంతో ఎదుర్కొని పోరాడిన వీరుడని తాటిపాముల వెంకట్ రాములు, మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకులు తెలిపారు. శనివారం హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామ నివాసి చిదురాల విశ్వనాథ్ గుప్తా వృద్ధాప్యం తో మృతి చెందగా విశ్వనాథ్ గుప్త భౌతిక దేహాన్ని ఎర్ర గుడ్డతో కప్పి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగినది.మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి తోకల హంస రెడ్డి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది.

# ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్



**కన్నాయిగూడెం,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా. కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు.ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని , హెలిపాడ్,గోదావరి నది వ్యూ పాయింట్ ను పరిశీలించి,అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇర్రిగేషన్ఈ ఈ శంకరయ్య, నారాయణ, ఆర్ డి ఓ వెంకటేష్, డి పి ఓ వెంకయ్య ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వితంతువులకు దివ్యాంగులకు కొత్త పించన్లు మంజూరు చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ పుల్ల మల్లయ్య.



**చిట్యాల ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వితంతువులకు వికలాంగులకు (దివ్యాంగులు) సరియైన ఇల్లు తిండి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారి అవాస్తలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన వారికి కొత్త పింఛన్ల తో పాటు ఇందిరమ్మ ఇండ్లు వివిధ సంక్షేమ పథకాలు మంజూరు చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యలి కోరారు.అనర్హులకు పించన్లు ఇచ్చి అర్హులకు ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు దుర్భరమైన జీవితాలను గడుపుతున్న వీరిలో ఎక్కువ నిరుపేదలు దళితులు ఉన్నారన్నారు. అర్హులైన దివ్యాంగులకు వితంతువులకు పింఛన్లతో పాటు వివిధ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.

# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి











**- సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకారులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని, గెలుపోటములు మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి ఖమ్మం కు పేరుతేవాలని మేయర్ తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు. క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి. సునీల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ కె. నవీన్, బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జిఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని, క్రీడాకారులు భూక్యా ఉమ, ఉపేందర్, భూక్యా గోపి, శశికళ, బయ్య నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**- గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలి**

**- ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు**

**- డి.పి.ఆర్.సి. సెంటర్‌లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించ వద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం దందాతో యువత భవిష్యత్తు ప్రమాదంలో వైన్ షాప్ లేని గ్రామాల్లోనూ విక్రయాలు బెల్ట్ షాపుల తరహాలో రహస్య అమ్మకాలు

**ఏటూరునాగారం,ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలు రోజురోజుకూ పెరుగుతూ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ దందా వల్ల గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అధికారిక వైన్ షాపులు లేని గ్రామాల్లో కూడా మద్యం సులభంగా లభిస్తుండటం యువతను మత్తు బాట పట్టిస్తున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మద్యం తరలించి గ్రామాల్లో రహస్యంగా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల ద్వారా మద్యం తీసుకువచ్చి కిరాణా దుకాణాలు, టీ షాపులు, ఇళ్ల వద్దే బెల్ట్ షాపుల మాదిరిగా అక్రమ విక్రయాలు సాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారిక అనుమతులు లేకుండానే ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ఈ దందా కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది.**యువతపై తీవ్ర ప్రభావం** ఈ అక్రమ మద్యం విక్రయాల వల్ల పాఠశాలలు, కాలేజీలకు వెళ్లాల్సిన యువత మద్యం మత్తులో మునిగి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువు, ఉపాధిపై దృష్టి పెట్టాల్సిన వయస్సులో మద్యం అలవాటు కావడం వల్ల నేరప్రవృత్తులు, గొడవలు, ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు.**కుటుంబాల్లో కలహాలు మహిళల ఆవేదన** యువత మద్యం సేవనం కారణంగా కుటుంబాల్లో రోజువారీ గొడవలు, హింస, ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోతు న్నాయని మహిళలు వాపోతు న్నారు. ఇంటి ఖర్చులకు ఉపయోగించాల్సిన డబ్బు మద్యం మీద ఖర్చువడంతో కుటుంబ జీవితం అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు.**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్** మండల సరిహద్దుల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం రవాణాను పూర్తిగా అరికట్టాలని, గ్రామాల్లో రహస్యంగా విక్రయాలు జరిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేక దాడి బృందాలు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.



# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి










**- సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

**- కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి జోష్ నింపిన రామసహాయం**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.. అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు. **నాకు క్రీడలంటే ఇష్టం : ఎంపీ** గతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాంరెడ్డిని ఘనంగా సత్కరించారు. డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగపాణి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబమూర్తి, పలువురు కోచ్ లు, పీఈటిలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు అధైర్య పడవద్దు

- కావలసినంత యూరియా అందుబాటులో ఉంది
- ఏజాజ్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి రామన్నపేట



**రామన్నపేట ఫిబ్రవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండల వ్యాప్తంగా రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని కావలసినంత యూరియా అందుబాటులో ఉంది మండల వ్యవసాయ కార్యాలయంలో కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన రైతులు యూరియా పై వినతి పత్రం అందజేసినారు రైతులకు యూరియా గోదాం నిల్వల్లో ప్యాకింగ్ చేసేటప్పుడు చివరి భాగంలో ఉంటే ఒకటి రెండు బస్తాల్లో మట్టి రేణువులు వచ్చినాయి అని రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చారు. రైతులు అధైర్య పడవద్దు అని అలా ఉన్న బస్తాలను తిరిగి సంబంధిత డీలర్ ను సంప్రదించి నూతన యూరియా బస్తాలను తీసుకోవాలని యూరియా అనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా రైతులకు అందిస్తున్న ప్రథమ పోషక మని యూరియాను కల్తీ చేసే అవకాశాలు ఎట్టి పరిస్థితుల్లో ఉండవని తెలిపినారు మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతిరోజు కావలసినంత యూరియా అందుబాటులో ఉంటుంది అని తెలిపినారు

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు సర్కార్ శ్రీకారం: డైట్‌కు మహర్దశ:ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి







**తిమ్మాపూర్,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** మారుతున్న కాలమాన పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన ఎల్ఎండీ కాలనీలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో 13.39 కోట్ల రూపాయలతో చేపట్టే ఆధునీకీరణ పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఆ క్రమంలోనే ఇక్కడి డైట్ కు మహర్దశ పట్టనున్నదన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నదే సర్కార్ ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన విద్య లేకపోతే సమాజం నష్టపోతుందన్నారు. అన్నివృత్తుల్లో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే అవకాశం గురువులకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. పాఠశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రావీణ్యం గల ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని, అందుకే ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం మొండయ్య, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణకుమార్, ఏఈ సయ్యద్ మక్దుమ్, కాంట్రాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు. పెళ్లిలకు ఎమ్మెల్యే హాజరుటీజీ ఎన్.పి.డి.సి.ఎల్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ కుమార్తె వివాహానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎఎంఆర్ ఉన్నతి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ పెళ్లిలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కరీంనగర్ - జగిత్యాల మార్గంలోని వసుధ కన్వెన్షన్ హాల్లో జరిగిన బొల్లం శైలజ - తిరుపతి రెడ్డి కుమార్తె వివాహానికి కూడా ఎమ్మెల్యే హాజరయ్యారు.

## పంతులు తండాలో పశువులకు

# వింత వ్యాధికి వైద్యం


- వెంటనే స్పందించిన అలంకాని పేట వైద్య సిబ్బంది

**నెక్కొండ ఫిబ్రవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామ పంచాయతి పరిధి పంతుల్ తండాలో పశువులకు తెలియని ఇంత వ్యాధి సోకడంతో వెంటనే మా యొక్క క్లస్టర్ అయిన అలంకానిపేట వైద్య సిబ్బందికి కాల్ చేసి వైద్యులకు సంప్రదించిన భానోత్ మోహన్ ం/శీ రాములు, సహకారంతో పశువులను సరైన టీకాలు వేయించడం జరిగింది. ఇందువల్ల పశువుల వ్యాధి మరింత సోకకుండా తగిన చర్యలు తీసుకోవచ్చని డాక్టర్ సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గూగులోతు లాల్ సింగ్, మరియు తండా వాసుల యొక్క పశువుల వ్యాధి గురించి తెలుసుకున్న డాక్టర్లు వెంటనే స్పందించినందుకు వారికి భానోత్ మోహన్ కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది.



# నేడు ప్రపంచ కవలల దినోత్సవం

- చాపలమడుగు నరేంద్ర బాబు, చందన DOB 12.4.23
- చూపరులను అబ్బుర పరిచేలా చిన్నారుల ప్రతిరూపాలు
















**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఒకే పోలిక.. అచ్చం ఒకరిని చూస్తే మరొకరిని... చూసినట్లే.. జిరాక్స్ టూ జిరాక్స్, ఒకే డ్రెస్.. ఇట్లా చెప్పుకుంటూ...పోతే కవలల గురించి ఎన్నో అంశాల్ని పోల్చి చెప్పవచ్చు. తల్లిగర్భంలో ఒకేసారి, ఒకే రూపంతో మొదలై.. క్షణాల వ్యవధిలోనే బయటి ప్రపంచానికి పరిచయమై ఒకే ముఖ కవలికలతో అందరినీ అమితంగా ఆకట్టుకుంటారు. అంతెందుకు పేర్లు కూడా ఒకేలా పెట్టుకొని తికమక చేస్తుంటారు. నేడు ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక కథనం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జూలూరుపాడు గ్రామానికి చెందిన చాపలమడుగు నరేంద్రబాబు, చందన లకు ఏప్రిల్ 12, 2023న ఇద్దరు కవలలు రోహన్, రోషన్ జన్మించారు. గతంలో వారి కుటుంబాల నేపద్యంలో కవలలు జన్మించిన దాఖలాలు లేవు. ఇప్పుడు జన్మించిన కవలలు రోహన్, రోషన్ లను చూసి తాతయ్య, నాయనమ్మ లు చాపలమడుగు రామ్మూర్తి, భూలక్ష్మీ ల ఆనందానికి అవధులు లేకుండాపోతున్నాయి. సంతోషంగా కవల పిల్లలతో రోజంతా సరదాగా గడుపుతున్నారు. **అన్నాచెల్లెళ్ల అనుబంధం** ఖమ్మం జిల్లా, వైరాలోని బ్రాహ్మణ పల్లికి చెందిన గొల్లమందల రాజు, అనిత దంపతులకు 2017 జనవరి 24న ఒకే కాన్పులో బాబు, పాప జన్మించారు. వీరే జార్జి విహాన్, అన్నిక మెర్లీ. కవలలు కావడంతో వీరి అలవాట్లు ఇంచుమించు ఒకేలా ఉంటున్నాయి. ఉదయం లేచిన తరువాత ఒక రికొకరు చూసుకోక పోతే వెంటనే హడా విడి చేస్తారు. బాబుకి ఎవరేమి ఇచ్చినా తీసు కొచ్చి చెల్లికి పెట్టే వరకు కుదురుగా ఉండదని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇద్దరికి ఒకే తరహా వస్తువులు కొనాల్సిందే. ఇద్దరు అన్యోన్యంగా ఉంటుంటారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ముస్తఫా నగర్ ప్రాంతానికి చెందిన గౌస్, తాజు వీరు ఇద్దరు కూడా కవలలే..1980 జులై 26 వ తేదీన వీరు జన్మించారు. ప్రస్తుతం వారు వివిధ వ్యాపారాలలో ఖమ్మం నగరంలోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఎవరైనా వ్యాపారవేత్తలు, రాజకీయ వేత్తలు మరెవరి కంట అయిన ఇద్దరు ఒకేసారి ప్రత్యక్షమైతే మాత్రం అందులో గౌస్ ఎవరు, తాజ్ ఎవరు కనుక్కోవడం కష్టం అన్నట్లుగా వారి రూపం వుంటుంది..ఇద్దరి అభిరుచులు కూడా ఒకేలా వుంటారు.ఖమ్మం నగరంలోని రాజు, అరుణ దంపతులకు జన్మించిన భానోద్రై, భాను తేజ్ లు కూడా కవలలే.. వారు ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్నారు.. ఇక స్కూల్లో టిచర్ కు మాత్రం వీటిని కనిపెట్టడం గుర్తుపట్టడం మాత్రం మహా కష్టమే..**జర్నలిస్ట్ పునాటి మనోజ్ కుమార్ పుత్ర రత్నాలు.** ఖమ్మనికి చెందిన పూనాటి మనోజ్, శ్రీ హార్య దంపతుల కవలలు అలోక్, అయాన్, పదేళ్ల వయసున్న వీరు ఒకే రూపం తో, ఒకే అభిరుచితో ఉండటం విశేషం. 5వ తరగతి చదుతున్నారు. ఐక్యూ లోను చురుకుగా ఉంటారు. ఇద్దరికీ ఒకే తరహా దుస్తులు, అట వస్తువులు కొనాలసిందే, వీరే అదృష్టం అంటూ ఆనందం వ్యక్తం చేస్తుంటారు ఈ కవలల తల్లి దండ్రులు.ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మారుతి నగర్ లో గల సుధీర్ రెడ్డి, నాగలక్ష్మీ దంపతుల ముద్దుల పుత్రరత్నాలు స్నేహారెడ్డి, సిద్దార్థరెడ్డి లు ఎస్ఎఫ్ఎస్ స్కూల్ లో 2వ తరగతి విద్య నభ్యసిస్తున్నారు

# రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా




తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు. ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.

# కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది. అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!



# భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్

తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న 'ద బ్లఫ్' సినిమాలోని 'బ్లడీ మేరీ' పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నల్లపూసలు, బంగారు సూత్రాలతో ఉండే ఈ పవిత్ర బంధం ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో సోనమ్ కపూర్ తన రాశి చక్రంతో కూడిన మంగళసూత్రాన్ని ఎంచుకోగా, ఆలియా భట్ తన హారంలో ఇన్ఫినిటీ గుర్తును చేర్చుకుంది. రాధికా మర్చంట్ సైతం తన మంగళసూత్రాన్ని బ్రాస్‌లెట్‌గా ధరించి ఆశ్చర్యపరిచింది. అయితే, ఇప్పుడు నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు. పెళ్లయిన వస్తువులను, గుర్తులను కేవలం మహిళలు మాత్రమే ధరించాలా? అనే చర్చ ఎప్పటి నుంచో ఉంది. చాలామంది పురుషులు పెళ్లి ఉంగరాలను కూడా పెట్టుకోవడానికి ఇష్టపడని ఈ రోజుల్లో, నిక్ జోనస్ తన భార్య దేశపు సంప్రదాయాన్ని తన మణికట్టుపై ధరించడం విశేషం. ఇది కేవలం స్టైల్ కోసం చేసిన ప్రయత్నం కాదు, తన భార్య నమ్మకాల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమే అనే భావనను ఆయన ఈ చిన్న చర్య ద్వారా చాటిచెప్పారు. నిక్ జోనస్ ప్రభావంతో ఇప్పుడు పురుషుల మంగళసూత్ర బ్రాస్‌లెట్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని ప్రముఖ జ్యువెలరీ డిజైనర్లు చెబుతున్నారు.

# పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను




ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు.

# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్



ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్ధతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్ధతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది. ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట.

# ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది.

